| S.NO. | QUESTIONS | RELEVANT FIGURE/SIGN IF ANY | OPTION1 | OPTION2 | OPTION3 | OPTION4 | ANSWER OPTION |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 0 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | ఒక కూడలివద్ద మీరు కుడివైపునకు తిరగాలనుకుంటున్నారు. అయితే మీ వాహనం యొక్క ఇండికేటర్ లైటు అందరికీ స్పష్టంగా కనపడడం లేదని భావిస్తే మీరేం చేస్తారు ? | 0 | వాహనం నుంచి కిందికి దిగి మీ ఇండికేటర్లు ఎలా పనిచేస్తున్నాయో పరిశీలించాలి | రోడ్డుకు ఎడమవైపున వున్న లేన్‌లోనే వుండిపోవాలి. | పూర్తిగా కుడి వైపునకు రావాలి | ఇండికేటర్‌తోపాటు కుడివైపునకు తిరుగుతున్నట్లు చేతితో కూడా సూచించాలి | 4 |
| 2 | పొగమంచు ఎక్కువగా వున్న పరిస్థితుల్లో ప్రయాణించాల్సివస్తే మీరేం చేస్తారు? | 0 | ముందు వెళ్తున్న వాహనం వెనుక వెలుగుతున్న లైట్లను గమనిస్తూ వాహనానికి దగ్గరగా ప్రయాణించాలి. | ఎట్టి పరిస్థితుల్లోనూ అద్దాలపై వున్న డి మిస్టిఫైయర్‌లను, వైపర్లను ఉపయోగించకూడదు | మీ ప్రయాణానికి సరిపోయేంతటి సమయాన్ని కేటాయించుకోవాలి. | ఎదుట వెళ్తున్న వాహనానికి కనీసం 2 సెకండ్ల సురక్షిత దూరాన్ని పాటించాలి. | 3 |
| 3 | మీ వాహనానికి ముందు గుర్రపు స్వారీ చేస్తున్నవారు ఎదురైతే మీరు ముందుగా చేయాల్సిన పనేమిటి ? | 0 | వాహనాన్ని రోడ్డు మధ్యకు తీసుకెళ్లాలి | వేగాన్ని తగ్గించేందుకు సిద్ధమవ్వాలి | వారిని దాటడానికి వేగం పెంచాలి | కుడివైపు తిరుగుతున్నట్లు సిగ్నల్ ఇవ్వాలి | 2 |
| 4 | పార్క్ చేసిన కార్ల వరుసగుండా పోతున్న సమయంలో మీముందున్న రోడ్డుపైన ఒక బంతి దొర్లుకుంటూ వెళ్లడం కనిపిస్తే ఏంచేయాలి ? | 0 | హారన్ మోగించి అదేవేగంతో ముందుకెళ్లాలి | హెడ్ లైట్లను వెలిగించి ఆర్పుతూ అదేవేగంతో ముందుకు పోవాలి | వేగాన్ని తగ్గించి ఎవరైనా చిన్నపిల్లలు ఎదురయితే ఆపడానికి సిద్ధంగా ఉండాలి | వాహనాన్ని ఆపి ఆగిఉన్న పిల్లల్ని బంతి తీసుకోమని సైగ చేయాలి | 3 |
| 5 | సైకిల్ పై వెళ్తున్నవ్యక్తి ముందుంటే జరిగే అవకాశమున్న ప్రమాదమేది ? | 0 | సైకిల్ నడిపేవారు ఎడమకు వెళ్లి సైకిల్ దిగిపోయే అవకాశముంటుంది | అతడు రోడ్డుపైకి దూసుకురావచ్చు | సైకిల్ క్యారియర్ పైన ఉన్న వస్తువులు రోడ్డుపైకి దొర్లవచ్చు | సైకిల్ పై ఉన్న వ్యక్తి రోడ్డు చివర కుడివైపు తిరగాలనుకోవచ్చు | 2 |
| 6 | ఈ తరహా వాహనాల్ని ఓవర్‌టేక్ చేసేటప్పుడు మరింత జాగ్రత్త అవసరం | 0 | ఎల్ బోర్డు ఉన్న వాహనాలు | తక్కువ వేగంతో వెళ్తున్న వాహనాలు | పాత వాహనాలు | కార్లు మొదలైన లైట్ వెహికిల్స్ | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 7 | ఎల్ బోర్డు వున్న (వాహనం నడపడం నేర్చుకుంటున్న) వారి వాహనాన్ని దాటి ముందుకు వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా వుండాలి. ఎందుకు? | 0 | వాటిని నడిపేవారు ఎప్పుడూ కుడిచేతివైపు వుండడానికి ప్రయత్నిస్తారు. | దీనివల్ల వారిపై వారికున్న నమ్మకం తగ్గుతుంది | వాళ్లు కంగారుపడొచ్చు. దానివల్ల ఏదైనా ప్రమాదం జరగొచ్చు | సాధారణంగా వాళ్లెవరూ అంత ఆరోగ్యవంతులు కారు | 3 |
| 8 | గతుకుల రోడ్డుపై ఒక ద్విచక్రవాహనం వెనకే ప్రయాణించాల్సి వచ్చినప్పుడు ఏం చేయాలంటే..? | 0 | ముందు వాహనానికి ఎక్కువ దూరంగా వుండేటట్లు జాగ్రత్తపడాలి | ఆ వాహనం హఠాత్తుగా అటూ ఇటూ ఊగుతుందేమో గమనిస్తూ ఉండాలి | ముందు వాహనం నడుపుతున్న వ్యక్తి హఠాత్తుగా దిశన మార్చుకోవచ్చని కూడా గమనించాలి | అన్ని సమాధానాలూ సరైనవే. | 4 |
| 9 | ఇలాంటి సందర్భాలలో ఎదుటి వాహనాన్ని దాటి ముందుకుపోకూడదు ? | 0 | ఎడమపక్క తిరిగేముందు | జంక్షన్ లేదా కూడలి దగ్గరపడుతున్న సమయంలో | ముందున్న ప్రదేశం సరిగ్గా కనపడని పరిస్థితులలో | అన్ని సమాధానాలూ సరైనవే. | 4 |
| 10 | ఎప్పుడు ఒక సైకిల్ ను ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు ? | 0 | చుట్టూ తిరిగి వెళ్లే మార్గం (రౌండ్ ఎబౌట్) దగ్గరపడుతున్న సమయంలో | ఇరుకు రోడ్డులో | ఎడమవైపునకు తిరిగే మలుపుకు కాస్త ముందర | కుడి మలుపు దగ్గర | 3 |
| 11 | బస్‌స్టాప్ నుండి బయలుదేరుతున్నట్లు సిగ్నల్ ఇస్తున్న బస్సు దగ్గరపడినప్పుడు ఏం చేయాలి ? | 0 | బస్సు కదలడానికి ముందే దాన్ని దాటి ముందుకు పోవాలి | ఏ ప్రమాదం లేదనిపిస్తే ఆ బస్సు బయలుదేరేందుకు అవకాశమివ్వాలి | బస్సు దగ్గర పడుతున్న సమయంలో మీ హెడ్‌లైట్లను ఫ్లాష్ చేస్తారు | మీరు ఎడమవైపునకు తిరుగుతున్నట్లుగా సిగ్నల్ ఇచ్చి బస్సును ముందుకెళ్ళవచ్చని చేతితో సిగ్నల్ ఇస్తారు. | 2 |
| 12 | ఒక మోటార్ సైకిల్ మీవాహనానికి అతి దగ్గరగా దాటుకుంటూ ముందుకుపోవడం గమనించారు. మీరేం చేస్తారు ? | 0 | హారన్ మోగిస్తారు | గట్టిగా బ్రేక్ వేస్తారు | ఇద్దరి మధ్య సురక్షితమైన దూరం ఉండేటట్లు జాగ్రత్త పడతారు | మీ లైట్లను వెలిగించి వెలిగిస్తూ, ఆర్పుతూ వుంటారు | 3 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 13 | గాలి ఎక్కువగా ఉన్న పరిస్థితుల్లో మోటార్ వేలో ప్రయాణిస్తున్నప్పుడు ఎత్తుగా ఉన్న వాహనాన్ని దాటవలసి వస్తే ఏంచేయాలి ? |  | మీ వేగాన్ని పెంచాలి | ఒక్కసారిగా వీచే గాలితో జాగ్రత్తగా ఉండాలి | ఆ వాహనానికి పక్కనే దగ్గరగా మీ వాహనాన్ని నడపాలి | మామూలు పరిస్థితులే ఉంటాయని ఆశించాలి | 2 |
| 14 | మీరు సిగ్నల్ లైట్లు లేని కూడలిని సమీపిస్తున్నారు. కొంతమంది పాదచారులు రోడ్డును దాటుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో మీరేం చేయాలి ? | 0 | వేగాన్ని తగ్గించకుండానే కూడలిలోకి దూసుకుపోవాలి | వేగాన్ని తగ్గించి జాగ్రత్త పడాలి | ఆగి, పాదచారులను రోడ్డు దాటనివ్వాలి | మీ హారన్ మోగిస్తూనే ఉండాలి | 3 |
| 15 | ట్రాఫిక్ లైట్ ద్వారా నియంత్రించబడుతున్న ఒక కూడలిలో మీరు యుటర్న్ తీసుకోవాలనుకుంటే ఏం చేయాలి ? | 0 | ట్రాఫిక్ లైట్ లేని ఇంకోకూడలి వద్దకు వెళ్లాలి | ఆకుపచ్చ లైటు వెలిగేవరకూ ఆగి, ఆతర్వాత యు టర్న్ తీసుకోవాలి | పోలీస్ అధికారి ఉన్న కూడలి వద్ద యు టర్న్ తీసుకోవాలి | యు టర్న్ తీసుకోవడాన్ని నివారించండి | 2 |
| 16 | మీరు రెండు లేన్లున్న వీధిలో ప్రయాణిస్తున్నారు. మీ ముందున్న వాహనం చాలా నెమ్మదిగా వెళ్తోంది. దానిముందు రోడ్డు అంతా ఖాళీగా ఉంటే మీరేం చేయాలి ? | 0 | ముందున్న వాహనం ఎడమవైపునుండి ముందుకు పోవాలి | ముందున్న వాహనం కుడివైపునుండి ముందుకు పోవాలి | ఎటువైపు వీలుంటే అటునుంచి ఎదుటి వాహనాన్ని దాటి ముందుకు పోవాలి | దానిని ఓవర్‌టేక్ చేయనేకూడదు | 2 |
| 17 | మీరు కూడళ్ళ దగ్గరకు చేరుతున్న సమయంలో మీ కుడి, ఎడమల ట్రాఫిక్‌ను గమనించాలి. ఇది ఏ సందర్భాల్లో వర్తిస్తుంది? | 0 | కూడళ్లకి వెళ్లే ప్రతిసారీ | ట్రాఫిక్ మరీ ఎక్కువగా ఉన్న సమయంలో మాత్రమే | స్టాప్ లైన్ దగ్గరకు వెళ్లేసమయంలో మాత్రమే | ఏదీ సరైన సమాధానం కాదు | 1 |
| 18 | మోటార్ వే పై వెళుతున్న సమయంలో ప్రమాదం జరగడం వల్ల మీ వేగాన్ని తగ్గించాల్సి వస్తే ఏంచేయాలి ? | 0 | మీ హారన్ మోగించండి | 'హజార్డ్ లైట్'ను వెలిగించండి | 'ఫాగ్‌లైట్లను' వెలిగించండి | మీ హెడ్‌లైట్లను పూర్తి ప్రకాశవంతంగా చేయడానికి హైబీమ్ వెలిగించండి | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 19 | మీరు ఒక మూలవరకూ ప్రయాణిస్తున్నప్పడు రోడ్డుమీద బురద ఉండటాన్ని గమనించారు. అప్పడు మీరేం చేయాలి ? | 0 | అద్దాలగుండా గమనిస్తూ ఇంకో లేన్ మారాలి | వాహనం వేగాన్ని పెంచి బురద మీదనుంచి వీలైనంత వేగంగా వెళ్లిపోవాలి | వేగాన్ని తగ్గించాలి | ఏదీ సరైన సమాధానం కాదు | 3 |
| 20 | మీరు మీ ముందు ఉన్న కారును దాటి వెళ్ళాలనుకున్నారు, మీరు ఆ కారు యొక్క కుడి ఇండికేటర్ వెలుగుతుండడం గమనిందారు అప్పడు మీరు ఏమి చేస్తారు | 0 | వేగంగా ఆ కారును దాటడానికి ప్రయత్నిస్తారు | ఆగిపోతారు | మీ హెడ్ లైట్లను వెలిగించి వేగంగా ముందుకు వెళ్తారు | మీ అద్దంలో చూసుకుంటూ కారు వెనుకాలే వెళతారు | 4 |
| 21 | రోడ్డు మధ్యలో విరిగిన తెల్లటి గీత దేనిని సూచిస్తుంది ? | 0 | ఎప్పడు దాటాలనిపిస్తే అప్పడు ఆగీత దాటి వెళ్లొచ్చు | ఎదుటినుంచి ఎటువంటి వాహనాలు రానప్పడు ఈ లైన్ను దాటవచ్చు | ఎటువంటి సందర్భంలోనూ ఈగీత దాటి వెళ్లకూడదు | మీరు సురక్షితంగా దాటగలమని భావించినప్పడు ఈగీతను క్రాస్చేసి మీ ముందు వాహనాన్ని దాటిన తర్వాత వెంటనే మీ లేన్లోకి తిరిగి చేరుకోవాలి | 4 |
| 22 | రోడ్డు మధ్యలో నిరంతరంగా ఉండే పసుపు/తెలుపు గీతను దాటవచ్చా? | 0 | సురక్షితం అని అనిపించేటప్పడు దాటవచ్చు | ఎదుటి నుంచి వాహనములు రానప్పడు దాటవచ్చును | ఎటువంటి సందర్భంలోనూ ఈగీత దాటి వెళ్లకూడదు | అవకాశం ఉన్నంతమేరకు దాటవద్దు | 3 |
| 23 | రోడ్డు మధ్యలో నిరంతరంగా ఉండే రెండు పసుపు రంగు గీతలకు అర్థం ఏమిటి? | 0 | ఓవర్ టేకింగ్ చేయవచ్చును | ఓవర్ టేకింగ్ చేయరాదు | ఓవర్ టేకింగ్ మరియు కుడి మలుపు తిరగరాదు | ఓవర్ టేకింగ్ చేయరాదు కుడి మలుపు తిరగవచ్చును | 3 |
| 24 | సాధారణ పరిస్థితుల్లో వెళ్లాల్సిన వేగం యొక్క అత్యధిక స్థాయిని వేగ పరిమితి చిహ్నం సూచిస్తుంది ? | 0 | నిజం | కాదు | రెండూ | ఏదీ కాదు | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 25 | ట్రాఫిక్ సిగ్నల్ తో నియంత్రించబడుతున్న జీబ్రా క్రాసింగ్ కు చేరువవుతున్న సమయంలో ఆకుపచ్చ లైటు వెలిగింది. కానీ ఇంకా కాలినడకన వెళ్లేవాళ్లు రోడ్డుపైనే ఉన్నారు. మీరేం చేయాలి ? | 0 | వేగాన్ని తగ్గించి వారికి దారి వదలాలి | మీకు అనుకూలంగా సిగ్నల్ ఉన్నందుకు వేగంగా ముందుకు వెళ్లిపోవాలి | వేగాన్ని పెంచినా పాదచారుల విషయంలో జాగ్రత్త వహించాలి | పైవేవీ సరైన సమాధానాలు కావు | 1 |
| 26 | సిగ్నల్ లైట్ మీరు ముందుకు పోవడానికి అనుకూలంగా ఉన్నా ఏ పరిస్థితులు ఎదురైతే మీరు అక్కడే ఆగిపోవాలి ? | 0 | రెండు మూడు మార్గాలు కలిసే ప్రదేశంలో రోడ్డుకు మరమ్మత్తులు జరుగుతున్నప్పడు | కాస్త దూరంగా వున్న బిచ్చగానికి దానం చేయాలనిపించినప్పడు | అలా చేయడం వల్ల జంక్షన్ మూసుకుపోతుందని భావిస్తే | డ్యూటీలో ఉన్న పోలీస్ అధికారి ఆగమని సైగచేస్తే | 4 |
| 27 | రెండు మూడు మార్గాలు కలిసే కూడలి వద్ద ఎరుపురంగు లైటు వెలిగి ఆరుతూ ఉంటే ఏమని అర్థం ? | 0 | వేగాన్ని తగ్గించి ఎంతో జాగ్రత్తగా వాహనాన్ని నడపాలని అర్థం | వేగాన్ని తగ్గించి కుడి, ఎడమల వచ్చే వాహనాలకు దారి వదలాలి | సిగ్నల్ లైటు సరిగ్గా పనిచేయట్లేదని,మీరు మరింత జాగ్రత్తగా ముదుకు పోవాలని అర్థం | ఆగి వెళ్లాల్సిన వాహనాలకు దారివదిలి, అందరూ వెళ్లిన తర్వాత నెమ్మదిగా ముందుకు పోవాలి | 4 |
| 28 | రెండు లేదా మూడు రోడ్లు కలిసే ఇంటర్‌సెక్షన్ దగ్గరపడుతున్న సమయంలో ఆకుపచ్చ రంగు సిగ్నల్ అప్పడే పసుపురంగుకు మారితే ఏం చేస్తారు? |  | వేగం పెంచి సిగ్నల్‌ను దాటడానికి ప్రయత్నించాలి | బ్రేక్‌వేసి వేగం తగ్గించి కూడలి దాటతారు | వెనుక వస్తున్న వాహనములను రియర్ వ్యూ మిర్రర్ లో గమనించి మీరు సిగ్నల్ వద్ద గీసిన స్టాప్‌లైన్‌కు ముందే ఆపాలి | జాగ్రత్తగా అటూ ఇటూ చూసి పోలీస్ ఉంటే అక్కడే ఆగాలి. లేకపోతే ముందుకు పోవాలి | 3 |
| 29 | కింది లైట్లలో ఏ లైటు పసుపు లైట్ తరువాత వస్తుంది | 0 | ఎరుపు | ఆకుపచ్చ | నీలం | ఏవికాదు | 1 |
| 30 | స్టాప్‌లైన్ సమీపించే సమయంలో సిగ్నల్ లైటు పసుపుపచ్చరంగుకు మారితే ఏంచేస్తారు ? |  | ముందుకు వెళ్లడానికి సిద్ధమవ్వాలి | దారి ఖాళీగా ఉంటే ముందుకు వెళ్లాలి | కాలినడకన వెళ్లేవారు ఎవరూ లేకుంటే మీరుముందుకు పోవాలి | స్టాప్‌లైన్ కంటే ముందు ఆగడానికి సిద్ధమవ్వాలి | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 31 | వాహనాన్ని నడుపుతూ హఠాత్తుగా ఆగాలనుకుంటే చేతితో సూచించే పద్ధతి ఏది | 0 | కుడి చేతిని బయటకు చాచి అరచెయ్యి కిందకి తిప్పి ఉంచాలి | కుడిచేతిని బయటకు జాపి మోచేతి వద్ద లంబకోణంలో పైకి మడచి అరచేతిని ముందుకు తిప్పాలి | ఎటువంటి సిగ్నల్ అవసరం లేదు | ఏవి కాదు | 2 |
| 32 | పసుపు రంగు లైటు ఫ్లాష్ అవుతున్న ఒక జంక్షన్ ఎదురైనప్పుడు ఏంచేయాలి ? | 0 | వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా ముందుకెళ్లాలి | ఏమాత్రం వీలున్నా ఆగి,సురక్షితంగా ముందుకెళ్లాలి | అదేవేగంతో ముందుకు పోవాలి | సిగ్నల్‌ను దాటి వెళ్లిపోవాలి | 1 |
| 33 | మీ వాహనాన్ని రోడ్డుపైన మలుపు తిప్పేటప్పుడు మీరేం చేయాలి ? | 0 | మీ వాహనం చుట్టుపక్కల ఇంకెవరైనా రోడ్డు మీద వెళ్తున్నారేమో పరిశీలించాలి | అవకాశముంటే డ్రయివ్‌పేను ఉపయోగించాలి | మలుపు తిరిగేంతవరకూ చేతిని హ్యాండ్ బ్రేక్ మీదనే ఉంచాలి | హెడ్‌లైట్లను వెలిగించి ఉంచాలి | 1 |
| 34 | మీరు వాహనం నడుపుతున్న సమయంలో మీ మొబైల్‌ఫోన్ మోగితే ఏంచేయాలి ? | 0 | వెంటనే ఆగిపోవాలి | వెంటనే కాల్ రిసీవ్ చేసుకోవాలి | సరైన ప్రదేశంలో వాహనాన్ని ఆపాలి | దగ్గరగా ఉన్న ప్లాట్‌ఫామ్ అంచువద్ద వాహనాన్ని ఆపాలి | 3 |
| 35 | మీరు డ్రయివింగ్ చేసే సమయంలో మీ ఏకాగ్రతను ఖచ్చితంగా కోల్పోయే సందర్భం ఏమిటి ? | 0 | మీ వాహనం ఎయిర్‌కండిషన్ ఆన్ చేస్తున్నప్పుడు | మొబైల్ ఫోన్ ఉపయోగిస్తున్నప్పుడు | వెనుకవున్న ట్రాఫిక్‌ను చూడటానికి ఉపయోగించే రేర్‌వ్యూ అద్దాలను గమనిస్తున్నప్పుడు | అన్ని సమాధానాలూ సరైనవే | 2 |
| 36 | మీరు జీబ్రాలైన్ల దగ్గరకు చేరుతున్న సమయంలో చాలామంది పాదచారులు వేచి ఉండటం గమనించారు. మీరేం చేయాలి ? | 0 | వృద్ధులకు, బలహీనులకు మాత్రమే దారి ఇవ్వాలి | వాహనం యొక్క వేగం తగ్గించి వాహనం ఆపడానికి సిద్ధంకావాలి | హెడ్‌లైట్లను ఉపయోగించి వారు రోడ్డు దాటవచ్చని సూచించాలి | వారిని రోడ్డు దాటమని చేతిని ఊపాలి | 2 |
| 37 | వాహనాన్ని ఆపడానికి ముందు మీరేం చేయాలి ? | 0 | హారన్ మోగించాలి | రియర్ వ్యూ, సైడ్ వ్యూ మిర్రర్లను గమనించాలి | పై గేరులోకి మారాలి | హెడ్ లైట్లను ఆపి వెలిగిస్తూ ఉండాలి | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 38 | పార్క్ చేసిన కారు వెనుక నుండి వెళ్ళేటప్పుడు నీవు ఏమి చేయాలి? |  | చుట్టు పక్కల గమనించాలి | కారులోని అన్ని అద్దాలను వాడాలి | సిగ్నల్ ఇవ్వాలి | పైవి అన్ని | 4 |
| 39 | మీవెనుక నీలంరంగు లైటును వెలిగించి ఆర్పుతూ ఒక అంబులెన్స్ రావడం గమనిస్తే ఏంచేయాలి ? | 0 | మీ వాహనాన్ని జాగ్రత్తగా పక్కకు జరిపి వీలైనంత వేగంగా దానికి దారి వదలాలి | వేగాన్ని పెంచి దానికి దూరంగా వెళ్లడానికి ప్రయత్నించాలి | అదేవేగంతో ముందుకెళ్లాలి | హఠాత్తుగా బ్రేక్ వేసి రోడ్డు మధ్యలో వెంటనే ఆగిపోవాలి | 1 |
| 40 | మీ వాహనాన్ని ఆపి, వదిలి వెళ్లవలసి వస్తే ఏంచేయాలి ? | 0 | చెట్టునీడలో ఆపి ఉంచాలి | ఎండలో ఆపి ఉంచాలి | నిశ్శబ్దంగా ఉన్న రోడ్డులో ఆపి ఉంచాలి | స్టీరింగ్ లాక్ వేయాలి | 4 |
| 41 | కింది వాహనాల్లో వేటిని దాటి ముందుకెళ్లే సమయంలో ఎక్కువ చోటు వదలాలి ? | 0 | మోటార్ సైకిల్, సైకిళ్లకు | ట్రాక్టర్ లకు | ట్రెల్లర్ లకు | పైవేవీ కావు | 1 |
| 42 | 'మోటార్‌వే'లో మీ వాహనం ఎప్పుడు ఆపాలి ? | 0 | ట్రాఫిక్ సిగ్నల్ ఎరుపురంగునకు మారినప్పుడు | పోలీస్ ఆగమన్నప్పుడు | అత్యవసరంగా లేదా వాహనం ఆగిపోయినప్పుడు | అన్ని సమాధానాలూ సరైనవే | 4 |
| 43 | ఈ కింది ప్రదేశాలలో మీరు కారును పార్క్ చేయడం లేదా ఆపి ఎదురుచూడటం చేయకూడదు ?. | 0 | బస్‌స్టాప్ వద్ద | ట్రాఫిక్ ఐలాండ్ వద్ద | ఇతరుల గేట్ ముందు | అన్ని సమాధానాలూ సరైనవే | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 44 | మీ వాహనాన్ని వదిలి వెళ్లాల్సి వస్తే దానిని ఎక్కడ పార్క్ చేయాలి ? | 0 | ట్రాఫిక్ ఐలాండ్ వద్ద | సురక్షిత పార్కింగ్ ప్రదేశంలో | మలుపులలో | సొరంగం దగ్గరగా | 2 |
| 45 | ఈ కింది ప్రదేశాలలో ఎక్కడ వాహనాన్ని పార్క్ చేయకూడదు ? | 0 | షాపింగ్ మాల్ వద్ద | బస్‌స్టాప్ వద్ద లేదా దగ్గరగా | జంక్షన్‌కు పదిమీటర్ల (32అడుగుల) దూరంలో | అన్ని సమాధానాలూ సరైనవే | 4 |
| 46 | ఈకింది ప్రదేశాలలో ఎక్కడ కారును పార్క్ చేయకూడదు ? | 0 | స్కూల్‌గేట్ వద్ద | పోలీస్‌స్టేషన్ దగ్గర | రోడ్డు పక్కన | వన్‌వే ఉన్న వీధిలో | 4 |
| 47 | మీ వాహనాన్ని కొద్ది నిమిషాల పాటు రక్షణ లేకుండా వదిలివెళ్లాల్సి వస్తే ఏంచేయాలి ? | 0 | వాహనానికి తాళం వేసి తాళం చెవి తీసుకోవాలి | ఇంజన్‌ను ఆపుచేయకుండా అలాగే వదిలేయాలి | ఇంజన్‌ను ఆపుచేయాలి. అయితే తాళాన్ని బండికే ఉంచాలి | ట్రాఫిక్ పోలీస్‌కు దగ్గరగా వాహనాన్ని పార్క్ చేయాలి | 1 |
| 48 | ఎటువంటి గుర్తులు, మార్కింగ్‌లు లేని కూడలి వద్ద రెండు వాహనాలు ఒకేసారి దగ్గరగా వచ్చాయి. ఏది ముందు వెళ్లాలి ? |  | ఏ వాహనమూ వెళ్లకూడదు | వేగంగా వెళ్తున్న వాహనం | వెడల్పుగా ఉన్న రోడ్డుపై ఉన్న వాహనం ముందు వెళ్లాలి | కుడివైపునుండి వస్తున్న వాహనం ముందు వెళ్లాలి | 4 |
| 49 | జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులు రోడ్డుదాటేందుకు పేవ్‌మెంట్‌పైన నిలబడి ఉన్నారు. సాధారణంగా మీరేం చేస్తారు ? | 0 | వాళ్లు జీబ్రా క్రాసింగ్ మీద అడుగుపెట్టకముందు వాహనాన్ని వేగంగా నడుపుతూ వెళ్ళిపోతారు | జీబ్రా క్రాసింగ్ వద్ద ఆగి వారిని వెళ్లనిస్తారు | స్టాప్‌లైన్ కంటే ముందే ఆగి, వాళ్లు రోడ్డు దాటేవరకు ఓపిగ్గా ఎదురుచూస్తారు | వాళ్లు ఇంకా పేవ్‌మెంట్‌పైనే ఉన్నారు కాబట్టి వాళ్లను పట్టించుకోవద్దు | 3 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 50 | ఈ కింద పేర్కొన్న ఏ సందర్భాల్లో మీ వాహనాన్ని వెనక్కి నడపకూడదు? | 0 | రద్దీరోడ్లపై | వన్‌వే ఉన్న రోడ్లమీద | చుట్టూ తిరిగి వెళ్లాల్సివచ్చే రోడ్లమీద | పై అన్ని సందర్భాలలోనూ | 4 |
| 51 | మీ వాహనం వెనక్కి నడపడం సురక్షితం కాదని మీకనిపిస్తే ఏం చేయాలి ? | 0 | హారన్‌ను మోగించాలి | ఇంజన్‌ను రివర్స్ చేయాలి | వాహనం దిగి పరిశీలించాలి | మెల్లగా రివర్స్ చేయాలి | 3 |
| 52 | సందుల్లో నుండి ప్రధాన మార్గంలోకి ఏసమయంలో మీవాహనాన్ని రివర్స్ చేయొచ్చు ? | 0 | రెండు మార్గాలపై ఎటువంటి వాహనాలు లేని సమయంలో | ఎట్టి పరిస్థితుల్లోనూ అలా చేయకూడదు | ఎప్పుడైనా రివర్స్ చేయవచ్చు | ప్రధాన మార్గంపై ఎటువంటి వాహనాలు లేని సమయంలో మాత్రమే అలా చేయొచ్చు | 2 |
| 53 | రద్దీగా వున్న ప్రాంతంలో కుడివైపునకు తిరగదల్చుకున్నారు. సిగ్నల్‌లైట్ వెలిగించినా, మీ ఉద్దేశం అందరికీ తెలిసేలా చేయడానికి భద్రత కోసం ఇంకా ఏం చేయాలి ? | 0 | హారన్ మోగించాలి | చేతితో కూడా సిగ్నల్ ఇవ్వాలి | మీ హెడ్ లైట్లను వెలిగించి ఆర్పుతూ ఉండాలి | మధ్యలోఉన్న గీతమీదకు చేరుకోవాలి | 2 |
| 54 | ట్రాఫిక్ సిగ్నళ్లు సరిగ్గా పనిచేయని సమయంలో మీరేం జాగ్రత్తలు తీసుకోవాలి ? | 0 | వేగాన్ని బాగా తగ్గించి ముందుకు కదలాలి | ఆగి.. కుడి, ఎడమలను బాగా గమనించి జాగ్రత్తగా ముందుకు పోవాలి | ఎటువంటి జాగ్రత్తలు తీసుకోనవసరం లేదు | అదేవేగంతో ముందుకు పోవాలి | 2 |
| 55 | మీ వాహనం వెనుక ఒక పోలీస్ కారు వస్తోంది. పోలీస్ అధికారి హెడ్ లైట్లను వెలిగించి ఆపి ఎడమవైపును చూపిస్తే మీరేం చేయాలి ? | 0 | ముందున్న ఎడమ మలుపు తిరగాలి | ఎడమవైపున ఆగాలి | వెంటనే ఆగాలి | కుడివైపుకు వెళ్లాలి | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 56 | చుట్టూ తిరిగి వెళ్లాల్సిన మార్గానికి చేరువవుతున్న సమయంలో వేటికి దారి ఇవ్వాలి ? |  | సైకిల్ పై వెళ్లేవారికి | నెమ్మదిగా వెళ్తున్న వాహనాలకు | మీకు కుడివైపున ఉన్న వాహనాలకు | మీకు ఎడమవైపున ఉన్న వాహనాలకు | 3 |
| 57 | ఒక సందులోకి మీరు వాహనాన్ని రివర్స్ చేస్తున్నారు. అప్పుడు మీరు ప్రధానంగాదేనిపైన దృష్టిపెట్టాలి ? | 0 | రేర్‌వ్యూ మిర్రర్‌పై | వెనుక అద్దంలోంచి చూస్తూ ఉండాలి | ఫ్లాట్‌ఫామ్ అంచుకు దగ్గరగా ఉన్న సైడ్ మిర్రర్ మీద | ఫ్లాట్‌ఫామ్ అంచుకు దూరంగా ఉన్న సైడ్ మిర్రర్ మీద | 2 |
| 58 | పార్కింగ్ స్థానం నుండి సురక్షితంగా వాహనాన్ని బయటకు తీసేటప్పుడు మీరేం చేయాలి ? | 0 | అన్ని అద్దాలనుంచి చుట్టూ అన్నివైపులా పరిశీలించాలి | ఇతర వాహనదారుల్ని వేగం తగ్గించుకోమని సిగ్నల్ ఇవ్వాలి | మీ ఎదురుగా ఇంకో వాహనం వున్నట్లయితే ఇటూఅటూ చూడకూడదు | ఇండికేటర్‌ను ఉపయోగించడంతో పాటు చేతితో కూడా సిగ్నల్ ఇవ్వాలి | 1 |
| 59 | రోడ్డు పనులు జరుగుతున్న ప్రదేశాల వద్దకు చేరుకుంటున్నప్పుడు మీరేం చేయకూడదు? | 0 | ఓవర్‌టేక్ చేయడం మొదలుపెట్టాలి. వేగాన్ని పెంచాలి | మీ వాహనం హెడ్‌లైట్లను ఫ్లాష్ చేయాలి | ఏదో ఒక సిగ్నల్‌ను ఇవ్వాలి | ఏదీ సరైన సమాధానం కాదు | 1 |
| 60 | ముందు వెళుతున్న వాహనాలను మీరు దగ్గరగా అనుసరించకపోవడానికి సహేతుకమైన కారణం ఏమిటి ? |  | ఎదుటి వాహనంలోనుంచి వచ్చే పొగను తప్పించుకోవడానికి | ఎదుటి వాహనాల చక్రాలు వెదజల్లే దుమ్ము, ధూళిని తప్పించుకోవడానికి | రోడ్డు పరిస్థితి స్పష్టంగా కనిపించడానికి, ఎదుటి వాహనానికి అకస్మాత్తుగా బ్రేక్ పడితే ఎదురయ్యే ప్రమాదాలనుంచి తప్పించుకోవడానికి | అలా చేస్తే డ్రయివింగ్ మీద ఎక్కువ శ్రద్ధ పెట్టాల్సిన అవసరం వుండదు కాబట్టి | 3 |
| 61 | మీరు సిగ్నల్ వద్దకు చేరే సమయానికి రెండు లేన్లలో వాహనాలు నిలిచిపోయి ఉన్నాయి. అప్పుడు మీరేం చేయాలి ? | 0 | ఆగిఉన్న వాహనాలను దాటి అన్నిటికన్నా ముందు ఆగాలి | రెండు లేన్లలోనూ ఆగిఉన్న వాహనాల మధ్యనుండి వెళ్లిపోవాలి | సరైన లేన్‌లో ఉన్న ఆఖరి వాహనం వెనక మీరు ఆగాలి | ఎక్కడైనా ఆగవచ్చు | 3 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 62 | ఒక పాదచారి ఎటువంటి గుర్తులు (మార్కింగ్స్) లేని కూడలివద్ద రోడ్డును దాటడానికి  ప్రయత్నిస్తున్నాడు. అప్పుడు మీరేం చేయాలి? | 0 | పాదచారుల రోడ్డును ఉపయోగించే హక్కును గౌరవించాలి | జాగ్రత్తగా ముందుకు వెళ్లాలి | వేగాన్ని తగ్గించి పాదచారులను హెచ్చరించాలి | వేగంగా రోడ్డు దాటమని చేతితో సైగచేయాలి | 1 |
| 63 | వాహనాన్ని నడుపుతున్న సమయంలో ఒక లేన్‌నుండి మరో లేన్‌కు మారాలంటే ఏంచేయాలి ? | 0 | పక్కకు తిరుగుతున‌న్నట్లు సరైన సిగ్నల్ ఇవ్వాలి | సురక్షితమని భావించినప్పుడు మాత్రమే సరైన సిగ్నల్‌ను ఇస్తూ 'లేన్'ను మారాలి | చట్టవిరుద్ధం కాబట్టి ఒకలేన్‌లో నుండి మరో లేన్‌లోకి మారకండి | లేన్లు మారకూడదు | 2 |
| 64 | ట్రాఫిక్ లైట్లు కానీ, పోలీస్ అధికారి కానీ, ఎటువంటి ట్రాఫిక్ గుర్తులు కానీ లేని కూడలి దగ్గరపడుతుంటే ఏం చేయాలి ? | 0 | వేగం తగ్గించి జాగ్రత్తగా ముందుకెళ్లాలి | పూర్తిగా ఆగిపోవాలి | వెళ్లేమార్గం ఖాళీగా ఉంటే వేగాన్ని మార్చనక్కరలేదు | పోలీస్ అధికారివచ్చే వరకు వేచి చూడాలి | 1 |
| 65 | మీరు ఫ్రీవే నుండి బయటకు పోయే మార్గం దాటిపోయినట్లయితే ఏంచేయాలి ? | 0 | మరో సరైన బయటికి పోయే మార్గం వచ్చేవరకూ అలాగే ముందుకు వెళ్లాలి | ఆగి, ఫ్రీవే మీదనే వెనక్కి తిరిగి మీరు దాటిపోయిన మలుపు చేరుకోవాలి | మలుపును దాటిన వెంటనే వాహనాన్ని ఆపి వెనకకు తిరగాలి | రేర్ వ్యూ మిర్రర్‌లో జాగ్రత్తగా గమనిస్తూ రివర్స్ చేయాలి | 1 |
| 66 | కూడలి ప్రదేశాల్లో కుడివైపునకు తిరిగేందుకు మీకు అనుమతి ఉంది. ఇంతలో కొన్ని ఫైరింజన్లు మిమ్మల్ని ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నిస్తే ఏంచేయాలి ? | 0 | మీకు తిరగడానికి అనుమతి ఉంది కనుక ముందుకు వెళ్లిపోతారు | ఆగి, ఫైరింజన్లను ముందుకు పోనిస్తారు | వేగాన్ని మరింత పెంచి ఫైరింజన్లను దాటుకొని పోతారు | అన్ని సమాధానాలూ సరైనవే | 2 |
| 67 | మీరు రోడ్డు ఎడమ అంచుకు దగ్గరగా భారీగా నీళ్లు నిలిచిపోయిన ప్రదేశానికి దగ్గరగా వెళ్తున్నారు. కొంతమంది పాదచారులు అటుగా వస్తూ కనిపించారు. మీరేం చేస్తారు ? | 0 | నిలిచిన నీళ్లను పట్టించుకోవద్దు | హఠాత్తుగా బ్రేక్ వేసి హారన్ మోగిస్తూనే ఉండండి | నీరు నిలిచిన ప్రదేశానికి చేరుకునే ముందే వేగాన్ని తగ్గించి నీళ్లు పాదచారుల మీద చిందకుండా నివారించాలి | పాదచారులను దూరంగా జరగమని చేతితో సిగ్నల్ ఇవ్వాలి | 3 |
| 68 | వృద్ధులు రోడ్డు దాటుతుంటే మీరేం చేస్తారు ? | 0 | మీరు వాళ్లను చూశారని తెలియజేస్తూ రోడ్డు దాటమని చేతితో సైగ చేస్తారు | సహనంతో ఉండి వారికి రోడ్డు దాటడానికి సరిపడా సమయాన్ని ఇవ్వండి | ఇంజన్‌ను రైజ్ చేస్తుండటం ద్వారా మీరు ఎదురుచూస్తున్న సంగతి వారికి తెలియజేయండి | వారికి వినికిడి శక్తి తక్కువగా ఉందనిపిస్తే మీ హారన్ మోగించండి | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 69 | నల్ల కళ్లజోడు పెట్టుకొని, చేతిలో కర్రను పట్టుకున్న ఓ వ్యక్తి కాలినడకన రోడ్డు దాటడానికి ప్రయత్నించడం కనిపించింది. మీరెలా అర్థం చేసుకుంటారు ? | 0 | ఆవ్యక్తి మూగవాడు | ఆవ్యక్తి చెవిటివాడు | ఆవ్యక్తికి ఏలోపమూ లేదు | ఆవ్యక్తి అంధుడు | 4 |
| 70 | పిల్లలు ఆడుకుంటున్న లేదా నడుస్తున్న రోడ్డు అంచుల్లో డ్రయివ్ చేస్తున్నప్పడు మీరేం చేయాలి ? | 0 | వారి ఆట పూర్తయ్యేవరకు వేచి ఉండాలి | మీ ఉనికిని వారు గమనించేలా హారన్ మోగించాలి | వాహనం వేగాన్ని తగ్గించి, సురక్షితంగా ఆపేందుకు సిద్ధం కావాలి | అదేవేగాన్ని కొనసాగిస్తూ ఆపిల్లలను దాటుకుంటూ ముందుకు పోవాలి | 3 |
| 71 | పాదచారులు ఎక్కువగా ఉన్న బస్ స్టాప్ వంటి ప్రదేశాలలో వాహనాలు నడుపుతున్నప్పడు ఇలా చేయడం చాలా ముఖ్యం. | 0 | మీ హారన్ ను ఆపకుండా మోగిస్తూ ఉండాలి | మీ హెడ్ లైట్లను హైబీమ్ లో ఉంచితే వారు మిమ్మల్ని ఇంకొంత స్పష్టంగా చూడగలుగుతారు | వారిని ఢీకొట్టే ప్రమాదాన్ని తప్పించడం కోసం వేగాన్ని పెంచండి | వేగాన్ని తగ్గించి, వారు రోడ్డు పైకి వచ్చే అవకాశాన్ని పరిశీలించాలి | 4 |
| 72 | మీ ముందు పాదచారులు రోడ్డుదాటే ప్రాంతంలో ఒక వాహనం ఆగి ఉంది. అప్పడు మీరు... | 0 | ఆ వాహనాన్ని ఓవర్ టేక్ చేయకూడదు | పాదచారులెవరూ రోడ్డు దాటే ప్రయత్నం చేస్తుండకపోతే ఓవర్ టేక్ చేయవచ్చు | ఆ దారిలో వస్తున్న వాహనాలేవీ లేకపోతే ఓవర్ టేక్ చేయొచ్చు. | హెడ్ లైట్లను ఫ్లాష్ చేస్తూ వేగంగా ముందుకు వెళ్లాలి | 1 |
| 73 | రోడ్డుపై వాహనాన్ని నడిపేటప్పడు? | 0 | రోడ్డుకు ఎడమ చేతి వైపు నడపాలి | రోడ్డుకు కుడిచేతి వైపు నడపాలి | జాగ్రత్తగా రోడ్డు మధ్యలో నడపాలి | నీకు వీలైన విదంగా రోడ్డుకు కుడి లేదా ఎడమ వైపు నడపాలి | 1 |
| 74 | మీరు రోడ్డుపై వాహనం నడుపుతున్నప్పడు ఎదురుగా వస్తున్న వాహనాలకు ఎటువైపునుండి దారి ఇవ్వాలి | 0 | కుడిచేతి వైపు | ఎడమ చేతి వైపు | రోడ్డు మధ్యలో | మీ వీలును బట్టి కుడి చేతి వైపు నుండి లేదా ఎడమ చేతి వైపు నుండి | 1 |
| 75 | మీరు రోడ్డుపై ఎడమ వైపునకు తిరగాల్సి వచ్చినప్పడు, నీవు ఎలా డ్రయివ్ చేయాలి | 0 | ఎంత వీలైతే అంత రోడ్డుకు ఎడమ చేతివైపునకు వెళ్ళాలి | ఎంత వీలైతే అంత రోడ్డుకు కుడీ చేతివైపునకు వెళ్ళాలి | వాహనాని సులభంగా తిప్పడానికి రోడ్డు మధ్యలోకి వెళ్లాలి | నీ సౌలభ్యం ప్రకారం కుడి లేదా ఎడమ వైపునకు వెళ్ళాలి | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 76 | మీరు రోడ్డు పై కుడి వైపునకు తిరగాల్సి వచ్చినప్పుడు, మీరు ఎలా డ్రయివ్ చేయాలి | 0 | కుడి వైపు సిగ్నల్ ఇవ్వాలి | మీరు వెళ్తున్న మార్గంలో ఎంత దగ్గరైతే అంత రోడ్డు మధ్యలోకి వెళ్లాలి | మీరు ప్రవేశించిన రోడ్డుపై ఎడమ వైపునకు వెళ్ళాలి | పైవి అన్ని | 4 |
| 77 | మీ ముందు వెళుతున్న వాహనాన్ని మీరు ఓవర్ టేక్ చేయాలి అనుకున్నారు మీరు ఎటుప్రక్క నుండి ఓవర్ టేక్ చేస్తారు? | 0 | ఆ వాహనం కుడి వైపు నుండి మాత్రమే | ఆ వాహనం ఎడమ వైపు నుండి మాత్రమే | ఆ వాహనం కుడి లేదా ఎడమ వైపు నుండి | పైవి ఏవి కావు | 1 |
| 78 | మీ ముందు వెళుతున్న వాహనాన్ని మీరు ఎడమ వైపునుండి ఓవర్ టేక్ చేయవచ్చా? | 0 | ముందు వాహనం డ్రయివర్ కుడి చేతి వైపు వెళ్లడానికి సిద్ధమైనప్పుడు, ఆ వాహనాని రోడ్డు మధ్యకు తీసుకు వెళ్ళినప్పుడు | ముందు వాహనం డ్రయివర్ నీ యొక్క సిగ్నల్స్ కి స్పందించనప్పుడు | మీరు తొందరగా మీ గమ్యానికి చేరుకోవలనుకున్నప్పుడు | నేషనల్ హైవే మీద | 1 |
| 79 | మీరు మీ ముందున్న వాహనాన్ని ఓవర్ టేక్ చేద్దామని అనుకున్న సమయంలో మీ వెనుక వచ్చే వాహనం మీ వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తుండడం గమనించినప్పుడు  మీరు ఏమి చేస్తారు | 0 | మీ ముందు వాహనాన్ని అతి వేగంతో ఓవర్ టేక్ చేస్తారు | వెనుక వాహనాన్ని దారి ఇవ్వకుండా ముందుకు వెళతారు | ప్రమాదకరం అని తెలిసి మీ ముందున్న వాహనాన్ని మీరు ఓవర్ టేక్ చేయడం మానేస్తారు | పైవి ఏవి కావు | 3 |
| 80 | ఈ క్రింది ప్రదేశాలలో ఎక్కడ ఓవర్ టేకింగ్ చేయకూడదు | 0 | ఇతర వాహనాలకు ఇబ్బందికరంగా లేదా ప్రమాదకరంగా ఉన్నప్పుడు | ప్రమాదపు మలుపు మరియు ఎత్తు ప్రదేశాలలో ముందు రోడ్డు సరిగ్గా కనపడనప్పుడు | నీ ముందు వాహనం డ్రయివర్ నీకు ఓవర్ టేక్ చేయుటకు అనుమతి ఇవ్వనప్పుడు | పైవి అన్నీ | 4 |
| 81 | మీ వాహనాన్ని వెనుక వచ్చే వాహనం ఓవర్ టేక్ చేయుచున్నప్పుడు మీరు ఏమి చేయాలి | 0 | మీ వాహనం వేగం పెంచాలి | వెనుక వాహనం గురించి పట్టించుకోకుండా ముందుకు వెళతావు | వేగాన్ని తగ్గించి, ప్రమాదం లేని సమయంలో  వెనుక వాహానానికి ఓవర్ టేక్ చేయడానికి అనుమతిస్తావు | పైవి ఏవి కావు | 3 |
| 82 | నీవు నీ వాహనం వేగాన్ని ఎప్పుడు తగ్గిస్తావు | 0 | ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర పసుపు రంగు లైటు వెలిగి ఆరుతున్నప్పుడు | కూడలికి చేరుతున్న సమయంలో | పాదచారుల క్రాసింగ్ దగ్గరికి చేరుకున్న సమయంలో | పైవి అన్నీ | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 83 | మీరు ఒక ప్రదాన రహదారి కూడలి వద్ద ప్రవేశించినప్పడు | 0 | ప్రదాన రహదారిలో వెళ్ళే వాహనాలకి దారి వదలాలి | వేగంగా ప్రదాన రహదారిపైకి వెళ్ళాలి | మీ కుడి చేతి వైపు నుండి వచ్చే వాహనములను అడ్డుకోవాలి | ప్రదాన రహదారి పై వెళ్ళు వాహనాలను మీ కొరకు ఆగమని చెప్పాలి | 1 |
| 84 | మీరు రోడ్డుపై వాహనాన్ని నడుపుతున్నప్పడు ఏ వాహనాలకు ప్రాదాన్యత ఇవ్వాలి? | 0 | అగ్ని మాపక వాహనాలకు | అంబులెన్సులకు | బారీ వాహనాలకు | 1 & 2 మాత్రమే | 4 |
| 85 | ట్రాఫిక్ సిగ్నల్ తో నియంత్రించబడుతున్న జీబ్రా క్రాసింగ్ కు చేరువవుతున్న సమయంలో ఆకుపచ్చ లైటు వెలిగింది. కానీ ఇంకా కాలినడకన వెళ్లేవాళ్లు రోడ్డుపైనే ఉన్నారు. మీరేం చేయాలి ? | 0 | హారన్ మ్రోగిస్తూ ముందుకు వెళ్ళాలి | పాదచారులు దాటి వెళ్ళేంతవరకు వేచి ఉండాలి | పాదచారులని ఆగమని సంజ్ఞ చేయాలి | కుడివైపునకు తిరిగి వెళ్లిపోవాలి | 2 |
| 86 | ట్రాఫిక్ సిగ్నల్ వద్ద మీరు యూ-టర్న్ తీసుకోవలనుకున్నప్పడు? | 0 | ముందుగా కుడి వైపు సిగ్నల్ ఇచ్చి అద్దంలోంచి చూస్తూ టర్న్ తీసుకోవాలి | వేగంగా టర్న్ తీసుకోవాలి | రోడ్డుకు ఎడమవైపునకు రావాలి | హారన్ మ్రోగిస్తూ టర్న్ తీసుకోవాలి | 1 |
| 87 | నీవు వాహనం నడుపుతున్నప్పడు నెమ్మదిగా వెళ్ళవలసి వచ్చినప్పడు, నీవు ఇచ్చే చేతి సిగ్నల్ ఏమిటి | 0 | కుడి చేతిని వాహనపు బయటకి చాపి కిందకి పైకి ఊపుతూ సిగ్నల్ ఇవ్వాలి | సమాంతరంగా కుడి చేతిని వాహనం బయటకు చాపి అరచేతిని ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | అడ్డంగా కుడి చేతిని వాహనం బయటకు చాపి అరచేతిని ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనపు బయటకు చాపి గడియారపు వ్యతిరేక దిశలో తిప్పుతూ సిగ్నల్ ఇవ్వాలి | 1 |
| 88 | రోడ్డు పై వాహనాన్ని నడుపుతున్నప్పడు అగడానికి ఇవ్వవలసిన చేతి సిగ్నల్ ఏమిటి | 0 | కుడి చేతిని వాహనపు బయటకి చాపి కిందకి పైకి ఊపుతూ సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనం బయటకు చాపి మోచేతిని పైకి ఎత్తి ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | అడ్డంగా కుడి చేతిని వాహనం బయటకు చాపి అరచేతిని ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనపు బయటకు చాపి గడియారపు వ్యతిరేక దిశలో తిప్పుతూ సిగ్నల్ ఇవ్వాలి | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 89 | వాహనం నడిపేటప్పుడు కుడివైపు తిరగాలంటే చేతితో ఇచ్చే సరైన సిగ్నల్ ఏది ? | 0 | కుడి చేతిని వాహనపు బయటకి చాపి  కిందకి పైకి ఊపుతూ సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనం బయటకు చాపి మోచేతిని పైకి ఎత్తి   ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనం బయటకు చాపి అరచేతిని ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనపు బయటకు చాపి గడియారపు వ్యతిరేక దిశలో తిప్పుతూ సిగ్నల్ ఇవ్వాలి | 3 |
| 90 | వాహనం నడిపేటప్పుడు ఎడమవైపు తిరగాలంటే చేతితో ఇచ్చే సరైన సిగ్నల్ ఏది ? | 0 | కుడి చేతిని వాహనపు బయటకి చాపి  కిందకి పైకి ఊపుతూ సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనం బయటకు చాపి మోచేతిని పైకి ఎత్తి   ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | అడ్డంగా కుడి చేతిని వాహనం బయటకు చాపి అరచేతిని ముందుకు చూపుతు సిగ్నల్ ఇవ్వాలి | కుడి చేతిని వాహనపు బయటకు చాపి గడియారపు వ్యతిరేక దిశలో అరచేతిని తిప్పుతూ  సిగ్నల్ ఇవ్వాలి | 4 |
| 91 | ఈ క్రింది వాటిలో ఏ ప్రదేశంలో మీ కారును పార్క్ చేయవచ్చును? | 0 | రోడ్ క్రాసింగ్ దగ్గర | రోడ్డు మలుపు దగ్గర | ఫుట్ పాత్ పై | పైవి ఏవి కావు | 4 |
| 92 | ఈ క్రింది వాటిలో ఏ ప్రదేశంలో మీ కారును పార్క్ చేయవచ్చును? | 0 | ట్రాఫిక్ లైట్ల దగ్గర | పాదచారుల క్రాసింగ్ దగ్గర | రద్దీగా ఉన్న ప్రదాన రహదారిపై | పైవి ఏవి కావు | 4 |
| 93 | ఈ క్రింది వాటిలో ఏ ప్రదేశంలో మీ కారును పార్క్ చేయవచ్చును? | 0 | ఇంకొక పార్క్ చేసిన వాహనం ముందు | పార్క్ చేసి ఉన్న ఇంకో వాహనం ప్రక్కన | ఎక్కడైతే పొడవాటి తెల్ల గీత ఉంటుందో అక్కడ | పైవి ఏవి కావు | 4 |
| 94 | విభజన అయ్యి ఉండే రహదారి పై వాహనం నడిపేటప్పుడు | 0 | ట్రాఫిక్ లేనప్పుడు లేన్ దాటవచ్చు | నెమ్మదిగా వెళుతున్నప్పుడు లేన్ దాటవచ్చును | సరైన సిగ్నల్ ఇచ్చి లేన్ దాటవచ్చును | ద్విచక్ర వాహనములు లేన్ దాటడానికి ఎటువంటి నిబంధనలు లేవు | 3 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 95 | ఒక పసుపు గీతచే రోడ్డు విభజించినప్పుడు | 0 | నీ ముందరి వాహనములను పసుపు గీత దాటకుండా ఓవర్ టేక్ చేయవచ్చును | నీ ముందు వాహనమును ఓవర్ టేక్ చేయరాదు | నీ ముందరి వాహనములను పసుపు గీత దాటి ఓవర్ టేక్ చేయవచ్చును | సిగ్నల్ ఇచ్చి నీ ముందరి వాహనములను పసుపు గీత దాటి ఓవర్ టేక్ చేయవచ్చును | 1 |
| 96 | మీరు రద్దీ ఉన్న రోడ్డులో వేరొక వాహనము వెనుకాల వెళుతున్నారు, మీరు ఏమి చేయాలి | 0 | ముందరి వాహనమునకు దగ్గరగా వెళ్ళాలి | మీ ముందు వాహనమునకు ప్రమాదం జరగకుండా సరిపడ దూరంలో ఉండాలి | ముందు వాహనమునకు చాల ఎక్కువ దూరంలో ఉండాలి | పైవి ఏవి కావు | 2 |
| 97 | నీవు ఇరుకైన కొండ మార్గం నుండి కిందకి దిగుతున్నప్పుడు, నీ ముందు నుండి వేరొక వాహనము వస్తున్నప్పుడు, నీవు ఏమి చేయాలి | 0 | నీ ముందు వస్తున్న వాహనమును ఆపి నీకు మార్గం ఇవ్వాలని అడగాలి | కొండ పైకి వస్తున్న వాహనములకు దారి ఇవ్వాలి | నీ వాహనమును ఎదురుగా వస్తున్న వాహనములకు అడ్డంగా పెట్టాలి | నీ వాహనము వేగం పెంచాలి | 2 |
| 98 | మీ వాహనం ముందున్న బస్ స్టాప్ వద్ద ఒక బస్సు బయలుదేరడానికి సిద్ధంగా ఉంది. దాని కుడివైపు ఇండికేటర్లు వెలుగుతూ ఉంటే మీరేం చేయాలి ? | 0 | మీ హెడ్ లైట్లను ఫ్లాష్ చేస్తూ వేగాన్ని తగ్గించండి | వేగాన్ని తగ్గించి,ఎటువంటి హానీ జరగదనుకుంటే బస్సును ముందుకు వెళ్లనివ్వాలి | హారన్ మోగించి ముందుకెళ్లాలి | వేగాన్ని తగ్గించి హారన్ మోగించాలి | 2 |
| 99 | అప్పటికే ఆకుపచ్చ లైటు వెలుగుతూ ఉన్న కూడలికి చేరువవుతున్న సమయంలో ఏంచేయాలి ? | 0 | వేగం పెంచాలి | అదే వేగాన్ని పాటించాలి | ఆగడానికి సిద్ధం కావాలి | గట్టిగా బ్రేక్ వేయాలి | 3 |
| 100 | మీరు భారీ సరుకుల రవాణా వాహనం వెనక వెళ్తున్నారు. ముందున్న వాహనం ఎడమకు తిరుగుతున్నట్లు సిగ్నల్ ఇచ్చి కుడికి తిరిగితే ఏంచేస్తారు ? |  | వేగాన్ని తగ్గించి ఆ వాహనాన్ని తిరగనివ్వాలి | ఎడమవైపునే ఉండి ముందుకు వెళ్తూనే ఉండాలి | కుడివైపునుంచే ఆ వాహనాన్ని దాటి ముందుకు వెళ్లాలి | అదేవేగాన్ని కొనసాగిస్తూ హారన్ మోగించాలి | 1 |
| 101 | ఒక గొర్రెల కాపరి మిమ్మల్ని ఆగమని అంటే ఏం చేయాలి ? | 0 | వాళ్లకి ఆహక్కు లేదు కాబట్టి అతన్ని పట్టించుకోనవసరం లేదు | ఆగి మీ ఇంజన్ ఆపేయండి | ఆగవద్దు కానీ, నెమ్మదిగా వెళ్లండి | వేగంగా అతన్ని దాటి ముందుకు వెళ్లడానికి ప్రయత్నించండి | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 102 | వాహనాన్ని రివర్స్ చేసుకునేటప్పుడు మీరు వెనకకు స్పష్టంగా గమనించలేరు. అప్పుడు మీరేం చేయాలి ? | 0 | కిటికీని తెరిచి వెనక్కిచూడాలి | తలుపు తెరిచి వెనక్కిచూడాలి | సైడ్ మిర్రర్ లో చూడాలి | ఇతరుల సాయంతో వాహనం వెనుక పరిస్థితులు తెలుసుకోవాలి | 4 |
| 103 | మీరు ఇద్దరు సైకిలిస్టులను అనుసరిస్తున్నారు. వాళ్లు ఎడమ లేన్ నుండి చుట్టూ తిరిగి వెళ్లే ప్రదేశానికి చేరుతున్నారు. వాళ్లు ఎటువైపు వెళ్తారని ఊహించవచ్చు ? | 0 | ఎడమ | కుడి | ఎటువైపైనా | తిన్నగా | 3 |
| 104 | ఓ ఇరుకైన సందులోంచి రాత్రివేళ వెళ్తున్నారు. ముందు నెమ్మదిగా పోతున్న ఓ వాహనం కుడివైపునకు వెళ్తున్నట్లు కొంతసేపటి నుండి సిగ్నల్ ఇస్తోంది. అప్పుడేం చేయాలి ? | 0 | ఎడమవైపునుండి ఓవర్ టేక్ చేయాలి | ఓవర్ టేక్ చేసే ముందు హెడ్ లైట్లను ఫ్లాష్ చేయాలి | కుడివైపు సిగ్నల్ ఇచ్చి హారన్ మోగించాలి | సిగ్నల్ ఆపే వరకు ఆగి ఓవర్ టేక్ చేయాలి | 4 |
| 105 | మోటార్ వేలోకి చేరేముందు మీరేం చేయాలి ? |  | హార్డ్ షోల్డర్ ను ఉపయోగించాలి | వేగంగా వెళ్లి లేన్ చివరన ఆగాలి | మోటార్ వేకి చేరేముందు ఆగాలి | అప్పటికే మోటార్ వేలో ఉన్న వాహనాలకు దారి వదలాలి | 4 |
| 106 | మోటార్ వేపై నడుపుతున్నప్పుడు పొరపాటున మీరు తిరగాల్సిన మలుపు దాటి ముందుకు పోతే ఏంచేస్తారు ? | 0 | . హార్డ్ షోల్డర్ వద్ద జాగ్రత్తగా వెనక్కి తిప్పుతారు | తర్వాత మలుపువరకూ ముందుకు వెళ్తారు | జాగ్రత్తగా రివర్స్ చేసి ఎడమలేన్ లోకి మరలుతారు | ఖాళీ దొరకగానే యూటర్న్ చేస్తారు | 2 |
| 107 | రోడ్డుపైన మీ వాహనాన్ని పార్క్ చేసి వెళ్తున్నారు. ఏ పరిస్థితుల్లో మీ ఇంజన్‌ను రన్నింగ్‌లో ఉంచాలి ? | | 5నిమిషాల కంటే తక్కువ సమయం పార్క్ చేసినప్పుడు | బ్యాటరీ ఛార్జ్ తగ్గిపోయినప్పుడు | 20 కిలోమీటర్ల వేగపరిమితి ఉన్న ప్రాంతాల్లో | ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇంజన్‌ను ఆన్ చేసి వుంచకూడదు | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 108 | చుట్టూ తిరిగి వెళ్లే ప్రదేశంలో నేరుగా ముందుకు వెళ్లాల్సి వస్తే ఏంచేయాలి ? | 0 | చుట్టూ తిరిగి వెళ్ళే ప్రదేశం వదిలేముందు ఎడమ ఇండికేటర్ ను వేయాలి | అసలు ఇండికేటర్లు ఉపయోగించకూడదు | ఆ ప్రదేశానికి చేరేముందు కుడి ఇండికేటర్ వేయాలి | ఆ ప్రదేశానికి చేరే ముందు ఎడమ ఇండికేటర్ వేయాలి. | 1 |
| 109 | కొండపై ప్రయాణించేటప్పుడు ఎవరికి దారివ్వాలి ? | 0 | కిందివైపునకు వచ్చేవారు | పైకి వెళ్లేవాహనాలకు | ఏ ఒక్కరికీ అవసరం లేదు | రోడ్డు పరిస్థితిని బట్టి | 2 |
| 110 | కూడలి వైపు వెళ్లేటప్పుడు ట్రాఫిక్ లైట్ గ్రీన్ నుంచి ఎల్లోకి మారితే ఏంచేయాలి ? | 0 | ట్రాఫిక్ లైట్ రెడ్ గా మారేలోగా కూడలిని దాటేందుకు వేగం పెంచాలి | ప్రమాదం లేకుండా ఆపగలిగితే కూడలికి ముందే ఆపాలి | తక్షణమే ఆపాలి | కార్నర్ వైపునకు వెళ్లి అక్కడ వెంటనే ఆపాలి | 2 |
| 111 | ఏదన్నా కూడలి నుంచి కుడివైపునకు మలుపు తిప్పాలంటే మీరు తప్పనిసరిగా చేయాల్సిందేమిటి ? | 0 | మలుపు తిరిగేముందే సిగ్నల్ ఇవ్వాలి | ట్రాఫిక్ మీకు దగ్గరగా వచ్చేవరకు సిగ్నల్ అవసరం లేదు | ఎలాంటి సిగ్నలూ అవసరం లేదు | మలుపు తిరగడానికి కనీసం 3సెకన్ల ముందర కుడివైపుకు సిగ్నల్ ఇవ్వాలి | 4 |
| 112 | వాహనాన్ని డ్రయివ్ చేస్తున్నప్పుడు, మీముందు ఒక జంతువు హఠాత్తుగా రోడ్డుకు అడ్డంగా పరుగెత్తడం గమనించారు. అప్పుడేం చేయాలి ? | 0 | వెంటనే బ్రేకుల్ని వేయాలి | హారన్ మోగించి ఎటువైపు వీలుంటే అటువైపునుంచి ఆ జంతువును ఓవర్ టేక్ చేయాలి | వేగాన్ని పెంచి ఆ జంతువు ముందుకు చేరుకోవాలి | వెనక వస్తున్న ట్రాఫిక్ ను చెక్ చేసి ఆ జంతువు రోడ్డు దాటేందుకు వీలుగా వేగాన్ని తగ్గించాలి, లేదా ఆగాలి | 4 |
| 113 | వర్షం పడుతున్నప్పుడు మరియు రోడ్డు తేమగా ఉన్నప్పుడు బ్రేక్ వేయాల్సి వస్తే ఏంచేయాలి ? | 0 | పూర్తి ఫోర్స్ ను ఉపయోగించాలి | బ్రేకులను తరచుగా వేయాలి | వీల్స్ ను లాక్ చేసేందుకు ప్రయత్నించాలి | ఏదీ సరైన సమాధానం కాదు | 2 |
| 114 | మీరు ఒకొండ నుండి ఏటవాలుగా కిందకు డ్రయివ్ చేసుకుంటూ వెళ్తున్నారు. మీ వాహనం యొక్క వేగాన్ని నియంత్రించడానికి తప్పనిసరిగా చేయాల్సిందేమిటి ? | 0 | 'లో గేర్'ను ఎంచుకొని బ్రేకులు జాగ్రత్తగా వేయాలి | 'హై గేర్'ను ఎంచుకొని బ్రేకులు జాగ్రత్తగా వేయాలి | 'హై గేర్'ను ఎంచుకొని బ్రేకులు వేయకూడదు | న్యూట్రల్ గేర్ వేసి బ్రేకులను గట్టిగా వేయాలి | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 115 | కొండమీదినుంచి కిందకు డ్రయివ్ చేస్తున్నారు. అప్పుడు ఏం చేయాలి ? | 0 | గరిష్ట టాకోమీటర్ పనితీరు కోసం టాప్ గేర్ ను వాడాలి | ఇంజన్ శబ్దాన్ని తగ్గించడానికి న్యూట్రల్ గేర్ వేయాలి | ఇగ్నీషన్ ఆఫ్ చేసి న్యూట్రల్ గేర్ లో డ్రైవ్ చేస్తూ ఇంధనాన్ని ఆదా చేయాలి | కొండపైకి వెళ్లేటప్పుడు ఏగేర్ ను వాడతారో దిగేటప్పుడు కూడా అదే గేర్ వాడాలి | 4 |
| 116 | జీబ్రా క్రాసింగ్ దగ్గర వేచిఉన్న పాదచారులకోసం ఆగారు. వారు రోడ్డు దాటడం మొదలు పెట్టకపోతే మీరేం చేయాలి? |  | సహనంతో వేచి ఉండాలి | మీ హారన్ మోగించాలి | డ్రైవ్ చేసుకుపోవాలి | క్రాస్ చేయమని వారికి చేయి ఊపి చెప్పాలి | 1 |
| 117 | ఎప్పుడు సైకిలిస్టును ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించకూడదు ? |  | ఎడమకు తిరిగేముందు | కుడికి తిరిగేముందు | వన్ వే ఉన్న వీధిలో | డ్యూయల్ క్యారేజ్ వే పైన | 1 |
| 118 | గాలి ఎక్కువగా వీస్తోంది. మీముందున్న మోటార్ సైకిలిస్టు ఒక పెద్ద వాహనాన్ని ఓవర్ టేక్ చేసే ప్రయంత్నంలో ఉన్నాడు. అప్పుడు మీరేం చేయాలి ? |  | వెంటనే మోటార్ సైకిలిస్టును ఓవర్ టేక్ చేయాలి | బాగా వెనుకనే ఉండాలి | మోటార్ సైకిలిస్టు పక్కనే ఉండాలి | మోటార్ సైకిలిస్టు దగ్గరగా ఉండాలి | 2 |
| 119 | మీరు కుడివైపు ఉన్న ఒక సందులోకి తిరగాలనుకుంటున్నారు. తిరగడానికి కొద్దిగా ముందుగా మోటార్ సైక్లిస్లను చెక్ చేయాలి ఎందుకంటే అతను | 0 | మీ ఎడమనుండి ఓవర్ టేక్ చేయవచ్చు | మిమ్మల్ని చాలా దగ్గరగా అనుసరించవచ్చు | పక్క రోడ్డు నుండి బయటకి రావచ్చు | కుడి నుండి ఓవర్ టేక్ చేయవచ్చు | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 120 | బారీ వాహనాన్ని మీరు దాటేందుకు తగిన దూరం ఉందాలని మీరు ప్రయత్నించినప్పుడు మరొక కారు మధ్యలోకి దూసుకు వస్తే ఏంచేస్తారు? | 0 | హారన్ మ్రోగిస్తారు | మరింత దూరం పెంచుతారు | హెడ్‌లైట్లను వెలిగించి ఆర్పుతారు | ఓవర్ టేక్ చేస్తారు | 2 |
| 121 | పాదచారులను రోడ్డు దాటవలసిందిగా ఎప్పుడు తొందరపెట్టవచ్చు? | 0 | పాదచారుల క్రాసింగ్ వద్ద | ఎప్పుడూ అలా చేయకూడదు | కూడలి వద్ద | పాఠశాలల వద్ద | 2 |
| 122 | మీ ముందు ఒక మోటార్ సైకిల్ మెల్లగా వెళ్తోంది. అది ఏవైపు తిరుగుతుందో తెలియనప్పుడు మీరేం చేయాలి? | 0 | ఎడమవైపు నుంచి దాటాలి | కుడివైపు నుంచి దాటాలి | వెనుకనే వుండాలి | మరింత దగ్గరగా వెళ్ళాలి | 3 |
| 123 | మలుపులో వేగంగా వెళుతూ గట్టిగా బ్రేక్ వేస్తే ? |  | మీ వాహనం స్థిరంగా వుంటుంది | అదుపు తప్పుతుంది | ఆగిపోతుంది | సురక్షితంగా మలుపును దాటుతుంది | 2 |
| 124 | పొడవైన, బరువుతో వెళుతున్న లారీ మీ వాహనాన్ని దాటివెళ్లేందుకు ఎక్కువ సమయం తీసుకుంటే ఏం చేస్తారు ? | 0 | వేగం పెంచుతారు | వేగం తగ్గిస్తారు | ఒకే వేగంలో వెళతారు | దిశ మార్చుకుంటారు | 2 |
| 125 | సైకిలిస్ట్ వెనుక వెళుతున్నప్పుడు ఎదురయ్యే ప్రధానమైన ప్రమాదం ఏమిటి ? | 0 | హఠాత్తుగా ఎడమవైపుకు వచ్చి సైకిలిస్ట్ కిందకు దిగవచ్చు | హఠాత్తుగా రోడ్డు పైన ఎటువైపైనా తిరగవచ్చు | సైకిల్ వెనుక పెట్టుకున్న సామాను కింద పడవచ్చు | రోడ్డు చివర కుడివైపుకు తిరగాలని ప్రయత్నించవచ్చు | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 126 | లైటింగ్ బాగా ఉన్న మోటారు వేపై రాత్రి సమయంలో వెళ్తున్నప్పుడు? | 0 | సైడు లైట్లను మాత్రమే ఉపయోగించాలి | ఎప్పుడూ హెడ్ లైట్లు ఉపయోగించాలి | వెనుక ఉండే మంచు లైట్లను ఉపయోగించాలి | వాతావరణం సరిగా లేనప్పుడే హెడ్ లైట్లను ఉపయోగించాలి | 2 |
| 127 | మీ ముందు సైక్లిస్ట్ వెళుతున్నాడు మీరు రాబోయే ఎడమ వైపు సందులోకి తిరగాలనుకుంటున్నారు అప్పుడు మీరు ఏం చేయాలి. |  | కూడలి రాకముందే సైక్లిస్ట్ ని ఓవర్ టేక్ చేయాలి | జంక్షన్ దాటే వరకు సైక్లిస్ట్ కు సమాంతరంగా వెళ్ళాలి | సైక్లిస్ట్ జంక్షన్ దాటే వరకు ఆగివుండాలి | కూడలి వద్ద సైక్లిస్ట్ చుట్టూ తిరిగి వెళ్ళాలి | 3 |
| 128 | పెద్ద లారీని ఓవర్ టేక్ చేయాలంటే మొట్టమొదట మీరు చేయవలసినది | 0 | త్వరగా దాటడానికి వీలుగా లారీకి దగ్గరగా వెళ్ళాలి | ఎడమవైపు దగ్గరగా వెళ్ళాలి | మీరు హెడ్‌లైట్లు ఫ్లాష్ చేసిన తరువాత ముందు డ్రయివర్ సిగ్నల్ ఇచ్చేంతవరకు ఆగాలి | రోడ్డు స్పష్టంగా కనబడేట్లు తగినంత దూరంలో ఉండాలి | 4 |
| 129 | మీరు పాదచారుల క్రాసింగ్ దగ్గర ఆగారు. పాదచారులు రోడ్డు క్రాస్ చేస్తున్నారు అప్పుడు మీరు ఏంచేస్తారు? | 0 | పాదచారులు రోడ్డు దాటేవరకు వేచి ఉంటారు | మెల్లగా మీ వాహనాన్ని ముందుకు కదుపుతూఉంటారు | మీ ఇంజన్ ఆపి, వేచి ఉంటారు | రోడ్డు దాటమని పాదచారులకు సూచిస్తారు | 1 |
| 130 | కూడలి లో ఎడమ వైపునకు తిరగాలనుకున్నారు అప్పటికి పాదచారులు రోడ్డు దాటుతున్నారు అప్పుడు మీరు ఏమిచేయాలి? |  | వారికి సరిపడ స్థలం ఇస్తూ ముందుకు వెళ్ళిపోవాలి | మీరు ఆగి రోడ్డు దాటమని వారికి చేయి ఊపాలి | హార్ మ్రోగించుకుంటు ముందుకు వెళ్ళాలి | వారికి దారి ఇవ్వాలి | 4 |
| 131 | ఒక పాదచారి సరిగ్గా రోడ్డుపైకి మీ ముందు వచ్చాడు. అప్పుడు మొదట మీరేం చేయాలి? | 0 | హారన్ మోగించాలి | మీ వాహనం అద్దాల్ని పరిశీలించాలి | హెడ్‌లైట్లు ఫ్లాష్ చేయాలి | బ్రేక్ వేయాలి | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 132 | మీరు ఒక రౌండ్అబౌట్ ప్రదేశానికి చేరారు. ఒక సైకిలిస్ట్ కుడివైపు తిరుగుతున్నట్లు సిగ్నల్ చూపాడు. మీరు ఏం చేస్తారు ? | 0 | కుడివైపు నుంచి ఓవర్‌టేక్ చేస్తారు | హారన్‌తో హెచ్చరిస్తారు | వెళ్ళమని సైకిలిస్ట్ కు సూచిస్తారు | సైకిలిస్ట్ కు దారి వదులుతారు | 4 |
| 133 | ట్రాఫిక్ సిగ్నల్ నీకు అనుకూలంగా ఉన్నా, మీరేంచేయాలి | | ఆగడానికి సిద్ధంగా ఉండాలి | అత్యవసర సమయాలలో వాటిని పట్టించుకోవలసిన అవసరం లేదు | ట్రాఫిక్ సిగ్నల్స్ పట్టించుకోని డ్రయివర్లను గమనించాలి | మంచు కురిసే సమయాలలో వెళ్లకూడదు | 3 |
| 134 | మీరు వెళుతున్న రోడ్డు పక్కన మీకు ఒక అవాంతరం కనిపించింది. మీరేం చేయాలి ? | 0 | వెళ్లిపోండి. మీకు ప్రాధాన్యత వుంది | వస్తూపోతున్న వాహనాలకు దారి ఇవ్వండి | వస్తున్న వాహనాలకు దారి ఇవ్వాలి | ముందుగా వెళ్లిపోవడానికి వేగం పెంచండి | 3 |
| 135 | ఎత్తైనా ప్రదేశంలో మీ వాహనాన్ని కొద్ది సేపు ఆపాలంటే మీరు ఏమి చేయాలి | 0 | క్లచ్ ను వాడాలి | కాలి బ్రేకును వాడాలి | న్యూట్రల్ చేసి పార్కింగ్ బ్రేకును వాడాలి | ఇంజన్ ఆపిన తరువాత పార్కింగ్ బ్రేక్ ను ఉపయోగించాలి | 4 |
| 136 | ఒక వ్యక్తి చేతిలో ఎర్ర రంగు ఉన్న తెల్లకర్రతో రోడ్డు దాటుతున్నప్పుడు మీరేం చేయాలి ? | 0 | అతను రోడ్డు దాటేంత వరకు వేచి ఉండాలి | అతన్ని కొట్టాలి, తోయాలి | అతన్ని ఎత్తి దాటించండి | పట్టించుకోకండి | 1 |
| 137 | మీరు 'టి-జంక్షన్' దగ్గర ఎదురుచూస్తున్నారు. కుడివైపునుండి ఎడమ సిగ్నల్ వేసుకుంటూ ఒక వాహనం వస్తున్నది. మీరేం చేయాలి ? | 0 | స్పీడు పెంచి వెళ్లిపోండి | ఆ వాహనం మలుపు తిరిగేదాకా ఆగండి | ఆ వాహనం జంక్షన్ చేరేలోగా వెళ్లిపోండి | మెల్లగా వెళ్లండి | 2 |
| 138 | వరుస స్పీడ్‌బ్రేకర్లున్న రోడ్డులో మీరు వెళ్తున్నారు. మీరేం చేయాలి ? | | వెళ్తున్నంతసేపూ వేగం తగ్గించి అంతే వేగంతో వాహనం నడపాలి | స్పీడ్‌బ్రేకర్లున్న ప్రతిచోటా వేగం త్వరగా పెంచాలి | ఎల్లవేళలా గరిష్ట పరిమితిలో అనుమతించిన వేగంతోనే కారును నడపాలి | పాఠశాలల సమయాల్లో మాత్రమే నెమ్మదిగా నడపాలి | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 139 | కుడి చేతి మలుపు వద్దకు చేరుకున్నప్పుడు నీవు ఎడమ వైపునకు ఉండాలి, ఎందుకు | 0 | మీ ముందు మార్గం బాగా కనబడడానికి | రోడ్డు ఎత్తుపల్లాలు అదిగమించుటకు | వెనుక ఉన్న వాహనములు ఓవర్ టేక్ చేయుటకు అనువుగా ఉండుటకు | జారేటప్పుడు జాగ్రత్తగా ఉండడానికి | 1 |
| 140 | మీరు పొడవైన కొండదిగుడు ప్రాంతంలాంటి చోట ఉన్నారు. మీ వాహన వేగాన్ని అదుపులో ఉంచడానికి మీరేం చేస్తారు ? | 0 | న్యూట్రల్ లోకి రావాలి | లోయర్‌గేర్‌కు మారుస్తారు | హ్యాండ్‌బ్రేక్‌ను గట్టిగా పట్టుకుంటారు | వాహనాన్ని పార్క్ చేసి బ్రేక్‌ను సున్నితంగా ఉపయోగిస్తారు | 2 |
| 141 | క్రాసింగ్ దగ్గరికి చేరుకునేటప్పుడు డ్రైవర్ చేయవలసిన పని ఏమిటి? | | అదేవేగంతో ముందుకు వెళ్ళాలి | హార్న్ మోగిందాలి | వేగంగా వెళ్ళిపోవాలి | వేగం తగ్గించి ఆపడానికి సిద్ధపడాలి | 4 |
| 142 | మీరు సైకిలిస్టు వెనుక ఉన్నారు. ట్రాఫిక్ లైట్ మారినపుడు మీరేం చేస్తారు? | | సైకిలిస్టు కంటే ముందే వెళ్లడానికి ప్రయత్నించండి | సైకిలిస్టుకు తగినంత స్థలాన్ని, సమయాన్ని ఇవ్వండి | కుడివైపునకు తిరగండి కానీ సైకిలిస్టుకు కూడా స్థలం కేటాయించండి | హారన్ మోగిస్తూ ముందుగా వెళ్లిపోండి | 2 |
| 143 | ట్రాఫిక్ లైట్ల దగ్గర మీరు ఎడమ వైపునకు వెళ్ళాలని అనుకున్నారు. మలుపు తిరిగే ముందు మీరు ఏమి చేయాలి | 0 | కుడి వైపు ఉండే అద్దాన్ని పరిశీలించాలి | తెల్లకారుకు సమీపంగా వెళ్ళాలి | గీతలపైనే నిలిచి ఉండాలి | మీ ఎడమ వైపుఉన్న ద్విచక్ర వాహనాలను పరిశీలించాలి | 4 |
| 144 | మీరు ఒక సైకిల్ వెనుక వెళుతున్నారు కొంచెం ముందర మీరు ఎడమవైపునకు తిరగాలి అప్పుడు ఏంచేస్తారు? | 0 | కూడలికి ముందుగానే సైకిల్ ని దాటి వెళ్తారు | కూడలి వచ్చే వరకు సైకిల్ తో సమానంగా వెళ్తారు | సైక్లిస్ట్ జంక్షన్ దాటే వరకు అతని వెనకే వెళ్తారు | కూడలి దగ్గర సైకిల్ చుట్టూ తిరిగి వెళ్తారు | 3 |
| 145 | మీరు పట్టణంలో వాహనం నడుపుతున్నారు. రోడ్డుకు అవతలివైపు బస్‌స్టాప్ దగ్గర ఒక బస్సు ఆగి ఉంది. ఆ సమయంలో మీరెందుకు జాగ్రత్తగా ఉండాలి ? | 0 | బస్సు చెడిపోయి ఉండొచ్చు | బస్సు వెనక నుండి పాదచారులు రోడ్డు దాటడానికి వస్తుండవచ్చు | బస్సు అకస్మాత్తుగా కదలవచ్చు | బస్సు అలాగే కదలకుండా ఉండొచ్చు | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 146 | మీరు ఒక చిన్న రౌండ్ఎబౌట్ని సమీపిస్తున్నారు. ముందుండే పొడవాటి వాహనం ఎడమవైపునకు సిగ్నలిస్తూ కుడివైపునకు వెళ్తోంది. మీరేం చేయాలి ? | 0 | మీ హారన్ మోగించండి | ఎడమవైపు నుండి ఓవర్‌టేక్ చేయండి | లారీ వెళ్లిన మార్గంలోనే మీరు కూడా వెళ్ళిపోండి | బాగా వెనక్కి ఉండండి | 4 |
| 147 | రోడ్డు పక్కన మీకు ఒక అవాంతరం కనిపించింది. మీరేం చేయాలి ? |  | వెళ్లిపోండి. మీకు ప్రాధాన్యత వుంది | వస్తున్న వాహనాలకు దారి ఇవ్వాలి | వస్తూపోతున్న వాహనాలకు దారి ఇవ్వండి | ముందుగా వెళ్లిపోవడానికి వేగం పెంచండి | 2 |
| 148 | రోడ్డు పక్కన పొడవుగా ఉన్న తెల్లని గీత |  | రోడ్డు అంచును సూచిస్తుంది | ప్రమాదాన్ని సమీపిస్తున్నదని చెబుతుంది | వాహనం అక్కడ ఆపకూడదని | ఓవర్‌టేక్ చేయకూడదని | 1 |
| 149 | మీరు టి-జంక్షన్ వద్ద వేచి ఉన్నారు. ఎడమవైపునకు సిగ్నల్‌ను ఫ్లాష్ చేస్తూ ఒక వాహనం కుడివైపునకు వస్తోంది. అప్పుడు మీరేం చేయాలి ? |  | మీ వాహనం ఆపకుండా బాగా వేగం పెంచండి | వాహనం మలుపు తిరిగేదాకా వేచి ఉండండి | ఆ వాహనం జంక్షన్ చేరేలోపే మీరు వెళ్లండి | మెల్లగా వెళ్లండి | 2 |
| 150 | ఏదైన ఎత్తైన ప్రదేశానికి వెళ్ళినప్పుడు కొద్ది సేపు ఆగాల్సి వస్తే ఏం చేయాలి? | 0 | కాలి బ్రేకును క్లచ్ ను వాడాలి | గేర్లను మాత్రమే వాడాలి | ఇంజన్ ఆపివేయాలి | పార్కింగ్ బ్రేక్ ను ఉపయోగిందాలి | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 151 | గొర్రెలు రోడ్డు దాటుతున్నప్పుడు ఏం చేయాలి? | 0 | వాహనాన్ని నెమ్మదిగా నడపాలి | వీలైనంత ఖాళీ స్థలం ఉండేలా చూడండి | వాహనాన్ని ఆపుచేసేందుకు తయారుగా ఉండాలి | అన్ని సమాధానాలూ సరైనవే | 4 |
| 152 | యు టర్న్ తీసుకునేప్పుడు ఎలాంటి హ్యాండ్ సిగ్నల్ ఇవాల్సి ఉంటుంది? | | ఎడమ వైపు తిరుగుతున్న సిగ్నల్ | స్లోడౌన్ అవుతున్నట్టు సూచించే సిగ్నల్ | కుడి వైపు తిరుగుతున్నట్టు సూచించే సిగ్నల్ | స్పెషల్ యూ టర్న్ సిగ్నల్ | 3 |
| 153 | మీ వాహనాన్ని ఇంకో వాహనం ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు మీరేం చేయాలి | 0 | మీరు కూడా జాగ్రత్తగా స్పీడును పెంచాలి | మీరు కూడా లేన్లను మార్చుకోవచ్చు | మీరు ఓవర్‌టేకింగ్ లేన్‌లోకి మారవచ్చు | మీరు మీ వాహనం వేగాన్ని పెంచకూడదు. | 4 |
| 154 | మీరు ఒక ఇరుకైన వంతెన వద్దకు వస్తూండగా, వంతెనపై ఇంకో వాహనం ఎదురునుంచి వస్తుందనుకోండి. అప్పుడు మీరేం చేయాలి? | 0 | మీ వేగాన్ని పెంచి త్వరగా బ్రిడ్జిని దాటాలి. | మీ హెడ్‌లైట్లను వెళిగించాలి | ఎదుటినుంచి వచ్చే వాహనం వంతెన దాటే వరకూ ఆగి, ఆ తరువాత వెళ్లాలి | హారన్ కొడుతూ వెళ్లిపోవాలి | 3 |
| 155 | మానవ రహిత రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్దకు వాహనం వచ్చినప్పుడు ఏం చేయాలి ? | | హారన్ కొడుతూ వాహనాన్ని దాటించేయాలి. | వాహనం హెడ్‌లైట్లను వెళిగించి వాహనాన్ని దాటించేయాలి. | డ్రయివర్ వాహనం నుంచి దిగి, ఏదైనా రైలు వస్తోందా అన్నది చూసి, ఏమీ రావడం లేదని నిర్ధారించుకున్నాక ముందుకు వెళ్లాలి. | డ్రయివర్ రైల్వే అధికారులతో రైళ్ల రాకపోకల సమయాల వివరాలను తెలుసుకోవాలి. | 3 |
| 156 | కొండ వాలులో పార్కింగ్ చేయాలనుకుంటే మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు | | స్టీరింగ్ వీల్‌ను రోడ్డుఅంచు వైపునకు తిప్పి ఉంచి, హ్యాండ్ బ్రేక్ గట్టిగా వేసి ఉంచడం | మరొక కారు బంపర్‌కు దగ్గరగా పార్కింగ్ చేయడం | వాహనం రెండు చక్రాలు రోడ్డు అంచున ఉండేట్లు పార్క్ చేయడం | స్టీరింగ్ వీల్‌ను రోడ్డు అంచుకు వ్యతిరేక దిశలో తిప్పి ఉందాలి | 1 |
| 157 | సరైన లైసెన్సు లేని వ్యక్తికి నడిపేందుకు మన వాహనాన్ని ఇవ్వడం సరైనదేనా? | | తీసుకున్నవాడే పూర్తిగా బాధ్యుడు కాబట్టి మన తప్పేం ఉండదు | ఇది తీవ్రమైన నేరం | వాహనం యాక్సిడెంట్ చేసినప్పుడే నేరం | ఏదీ సరైన సమాధానం కాదు | 2 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 158 | యు-టర్న్ ఎక్కడ నిషేదించబడినది | | నో యుటర్న్ సిగ్నల్ ఉన్న రోడ్డుపై | రద్దీగా ఉన్న రోడ్డుపై | యు టర్న్ చేయడం సురక్షితం కానప్పడు | పైవి అన్ని | 4 |
| 159 | రోడ్డు మలుపు తిరిగే చోట పాదదారులు రోడ్డును ఎందుకు దాటకూడదు? |  | వారు రోడ్డును వేగంగా దాటలేకపోవచ్చు | వారు తోటి పాదదారులకు ఇబ్బంది కలిగించే ప్రమాదం ఉంది | చిన్నపిల్లలు భయపడే అవకాశం ఉంది | మలుపుల దగ్గర రోడ్ క్రాస్ చేసేవారిని డ్రయివర్లు గమనించలేకపోయే ప్రమాదం ఉంది | 4 |

| S.NO. | QUESTIONS | RELEVANT FIGURE/SIGN IF ANY | OPTION1 | OPTION2 | OPTION3 | OPTION4 | ANSWER OPTION |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 0 | 3 | 4 | 5 | 6 | 7 |
| 1 | వాహనాన్ని నడిపే సమయంలో మూడు పనుల్ని మళ్లీమళ్లీ చేస్తుండాల్సివస్తుంది. ఆ పనులను చేసే సరైన వరుసక్రమం ఏది? | 0 | ఆలోచించడం, పనిచేయడం మరియు గమనించడం | పనిచేయడం, ఆలోచించడం మరియు గమనించడం | గమనించడం, ఆలోచించడం మరియు పనిచేయడం | గమనించడం, పనిచేయడం మరియు ఆలోచించడం | 3 |
| 2 | వాహనాన్ని నడుపుతున్న సమయంలో ఈ కింద పేర్కొన్న వాటిలో ఏ పని నిరంతరం చేస్తూనే ఉండాలి? | 0 | ట్యాంకులో ఇంధనస్థాయిని గమనిస్తూ ఉండాలి | రోడ్డుపై ఎదురవబోయే పరిస్థితులను అంచనా వేస్తూ ఉండాలి | వాహనం సాఫీగా నడిచేందుకు వాహనం యొక్క కంట్రోల్స్ అన్నిటినీ నియంత్రిస్తూ ఉండాలి | వాహనం యొక్క అన్ని కంట్రోల్స్ ను నేరుగా గమనిస్తూ ఉండాలి | 2 |
| 3 | వాహనాన్ని నడిపేసమయంలో అలసిపోయినట్లు అనిపిస్తే ఏంచేయాలి ? | 0 | వేగాన్ని కొద్దిగా పెంచాలి | వేగాన్ని కొద్దిగా తగ్గించాలి | కాస్త ఖాళీగా ఉన్న రోడ్డును ఎంచుకోవాలి | విశ్రాంతి కోసం వాహనాన్ని సురక్షిత ప్రదేశంలో ఆపాలి | 4 |
| 4 | సీటు పైభాగంలో ఉన్న హెడ్ రెస్ట్ లను సరిగ్గా అమర్చడం వల్ల ఏంలాభం ? | 0 | ఎంతో సౌకర్యంగా ఉంటుంది | మెడకు దెబ్బ తగలకుండా కాపాడుతుంది | విశ్రాంతి పొందడానికి ఉపయోగపడుతుంది | మీరు వాహనాన్ని నడిపే భంగిమను అలాగే కొనసాగించేందుకు సహాయపడుతుంది | 2 |
| 5 | మీరు ఏసమయంలో మాత్రమే మొబైల్ ఫోన్లను ఉపయోగించాలి ? | 0 | ఎవరైనా ఫోన్ చేసినప్పుడు | వాహనం ఆగి ఉండి సరిగ్గా పార్క్ చేసి ఉన్నప్పుడు | గంటకు 30 కి.మీ.తక్కువ వేగంతో వెళ్తున్నప్పుడు | గేర్లు లేని వాహనాన్ని నడుపుతున్నప్పుడు | 2 |
| 6 | వాహనాన్ని నడిపేటప్పుడు ఇవి నిరోధించాలి. | 0 | ఇతర వాహనదారులు తప్పుగా ప్రవర్తించినా స్పందించకూడదు | హోర్డింగులను చూస్తూ డ్రయివింగ్‌ను అశ్రద్ధ చేయకూడదు | ఇతర వాహనదారులు తప్పుగా ప్రవర్తించినా స్పందించకూడదు, మరియు హోర్డింగులను చూస్తూ డ్రయివింగ్‌ను అశ్రద్ధ చేయకూడదు. | డ్యాష్‌బోర్డు గేజ్‌లను గమనిస్తూ ఉండిపోతే మీరు వాహనం నడపడం మీద ధ్యాస పెట్టలేకపోవచ్చు | 3 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 7 | ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వచ్చినప్పుడు మధ్యలో తరచూ ఆగుతూ ఉండాలి. అంతేకాకుండా... | 0 | కొద్దిగా విశ్రాంతి తీసుకోవాలి | ఇంధనాన్ని నింపుకోవాలి | భోజనం చేయాలి | ఏదైనా తాగాలి | 1 |
| 8 | రక్షణాత్మక చోదనం (డిఫెన్సింగ్ డ్రయివింగ్) అంటే ఏమిటి ? | 0 | అప్రమత్తంగా ఉండటం, జరగబోయేది ముందుగా ఊహించగలగడం | ఎల్లప్పుడూ తక్కువ వేగంతో మృదువుగా నడపడం | ఎల్లప్పుడూ ఇతరులను ముందుకు వెళ్లనివ్వడం | వేగంగా వెళ్లే వాహనాలకోసం ఒక పక్కన ఆగిపోవడం | 1 |
| 9 | లెర్నర్స్ రోడ్డు పై వాహనాన్ని నడుపుతున్నప్పుడు ఇవి కలిగి ఉండాలి | 0 | వాహనం యొక్క రిజిస్ట్రేషన్ కాగితాలు | ఎవ్వరు ఉండవలసిన అవసరం లేదు | లెర్నింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి | 12 నెలలలోపు డ్రైవింగ్ పరీక్షకు హాజరు కావాలి | 3 |
| 10 | రాత్రివేళల్లో వాహనాలను నడిపేటప్పుడు ఈరకం కళ్లజోళ్లను ఉపయోగించరాదు ? | 0 | హాఫ్-మూన్ గ్లాసులు | గుండ్రని | బై-ఫోకల్ | టింటెడ్ | 4 |
| 11 | కారులోపలి అద్దంపై వేలాడే వస్తువులు... | 0 | మీ దృష్టికి అడ్డొచ్చి మీ ధ్యాసను మళ్ళిస్తాయి | మీ డ్రయివింగ్ సామర్థ్యాన్ని పెంచుతాయి | మీ ధ్యాసను పెంచడానికి పనికొస్తాయి | ఏదీ సరైన సమాధానం కాదు | 1 |
| 12 | డ్రయివింగ్ సమయంలో అలసటను తగ్గించుకోవాలంటే మంచి మార్గమేది ? | 0 | రాత్రిపూట డ్రయివింగ్ చేయకండి | విశ్రాంతి తీసుకునేందుకు ఆగండి | ఎటువంటి బరువులను తీసుకెళ్లకండి | నాణ్యమైన విస్కీ రెండుపెగ్గులు తాగండి | 2 |
| 13 | బ్రేక్ వేసిన తర్వాత వాహనం ఆగే దూరం ఏ పరిస్థితులలో ఎక్కువగా ఉంటుంది ? | 0 | వర్షం పడుతున్నప్పుడు | పొగమంచు ఉన్నప్పుడు | రాత్రి సమయంలో | గాలి బలంగా వీస్తున్నప్పుడు | 1 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 14 | సూర్యోదయానికి ముందు లేదా సూర్యాస్తమయం సమయంలో డ్రయివ్ చేస్తున్నప్పుడు మీరేం చేయాలి ? | 0 | హెడ్‌లైట్ల కాంతిని తగ్గించడానికి మీసన్‌గ్లాసులు ధరించాలి | మీ వాహనం యొక్క హెడ్‌లైట్లను 'లో బీమ్' లోకి మార్చాలి | హజార్డ్ వార్నింగ్ లైట్లను ఆన్ చేయాలి | వేగంగా వెళ్ళిపోవాలి | 2 |
| 15 | ఈ కింద పేర్కొన్నవారిలో ఎవరికి రోడ్డు కూడళ్ళలో ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది ? | 0 | మోటార్ సైకిల్ నడిపేవారికి | సైక్లిస్టులకు | పాదచారులకు | అన్ని సమాధానాలూ సరైనవే | 4 |
| 16 | ఇతర వాహనాల వారు ఏపరిస్థితుల్లో వారి హెడ్ లైట్లను మీపై ఫ్లాష్ చేయవచ్చు ? | 0 | వారి ఉనికిని మీకుతెలియజేయడానికి | ముందర ఏదో ప్రమాదం పొంచిఉందని తెలవడానికి | మీరు వేగ పరిమితులు దాటి వెళ్తున్నారని హెచ్చరించడానికి | మీకు దారి ఇస్తున్నామని చెప్పడానికి | 1 |
| 17 | రోడ్డు అంచునుండి బయలుదేరి వెళ్లే సమయంలో ఇతర వాహనాలను, మనుషులను లేదా జంతువులను ఢీకొట్టకుండా ఉండాలంటే ఏంచేయాలి ? | 0 | కారునుండి దిగి చుట్టూ ఉన్న ప్రదేశాన్ని గమనించి వాహనాన్ని వేగంగా నడుపుకుంటూ పోవాలి | హారన్ ను నిరంతరం మోగిస్తూనే ఉండాలి | బయలుదేరే ముందే మిర్రర్లనుంచి, భుజాలపైనుంచి చుట్టూ గమనించాలి | అన్ని సమాధానాలూ సరైనవే | 3 |
| 18 | ఈక్రిందివాటిలో ఏ ప్రకటన సరైంది ? | 0 | పాదచారులకు రోడ్డుపై ప్రత్యేక అధికారాలేవీ లేవు | పాదచారులకు జీబ్రాలైన్ వద్ద మాత్రమే రోడ్డుపై వెళ్లేందుకు అనుమతించాలి | పాదచారుల హక్కు వారు రోడ్డు దాటినంత వరకు ఆగాలి | ఏదీ సరైన సమాధానం కాదు | 3 |
| 19 | తేమ వాతావరణంలో వాహనాన్ని నడిపే సమయంలో మీరేం చేయాలి ? | 0 | పాదచారులపై నీళ్లు చిమ్మకుండా వాహనాన్ని రోడ్డు మధ్యలో ఆపాలి | వేగంగా, ప్రమాద భరితంగా రోడ్డు దాటుతున్న పాదచారులను గమనించాలి | ఆగి, వృద్ధులను రోడ్డు దాటడానికి సహాయపడాలి | నిర్దిష్టమైన వేగంలోనే వాహనాన్ని నడపాలి | 2 |
| 20 | మీకు ఆదేశాలను జారీచేసే సైన్‌బోర్డులను గమనించి వాటిని ఖచ్చితంగా పాటించాలి. ఆ బోర్డులు సాధారణంగా ఏరంగులు, ఆకారాల్లో ఉంటాయి ? | 0 | నల్ల త్రికోణాకారం | ఎరుపు త్రికోణాకారం | నీలం దీర్ఘచతురస్రాకారం | ఎరుపు / నీలం రంగు వృత్తాకారం | 4 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 21 | ఎరుపురంగు ట్రాఫిక్ లైట్ వెలిగితే ఏమని అర్థం ? | 0 | మరే ఇతర వాహనాలు లేని సమయంలో తిన్నగా ముందుకు పోవచ్చని అర్థం | తెల్లని స్టాప్ లైన్ వెనకే ఆగాలని అర్థం | ఎటువంటి ప్రమాదం లేదనిపిస్తే ఎడమవైపునకు తిరగొచ్చు | ఇతర వాహనాలు బయలుదేరితే వెంటనే ఆపడానికి వీలుగా వేగాన్ని తగ్గించాలి | 2 |
| 22 | మీరు లెర్నర్స్ లైసెన్స్ మాత్రమే కలిగిఉన్నారు మీరు కారును ఏ సందర్భంలో నడపకూడదు? | 0 | గంటకు 50కిలోమీటర్ల వేగంతో | రాత్రివేళల్లో | పర్మినెంట్ లైసెన్స్ వున్న వ్యక్తి మీ వాహనంలో లేనప్పుడు | ఏదీ సరైన సమాధానం కాదు | 3 |
| 23 | ఈ కింద పేర్కొన్న ఏ సందర్భంలో మీ వాహనాన్ని ఆపివేయాలి ? | 0 | ప్రమాదంలో మీ వాహనం చిక్కుకున్నప్పుడు | రెడ్ సిగ్నల్ పడినప్పుడు | పోలీస్ అధికారి ఆపమని సిగ్నల్ ఇచ్చినప్పుడు | పై అన్ని సందర్భాల్లోనూ | 4 |
| 24 | మలుపు తిరిగిన వెంటనే ఇండికేటర్ ను ఎందుకు ఆపుచేయాలి ? | 0 | బ్యాటరీ అయిపోకుండా ఉండేందుకు | ఇతర వాహనాల వారు తప్పుగా అర్థం చేసుకోకుండా ఉండడానికి | రోడ్డుపై ఉన్న ఇతరులకు కళ్లు చెదరకుండా ఉండేందుకు | ఇండికేటర్ రిలే పాడైపోకుండా ఉండటానికి | 2 |
